

మాజీమంత్రి హరీశ్‌రావును కలిసిన జిన్నారం బీఆర్ఎస్ నాయకులు

హరీశ్‌రావును కలిసిన జిన్నారం నాయకులు

జిన్నారం ఫిబ్రవరి 24: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును జిన్నారం మండల బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు వెంకటేశంగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు ఉద్యమ నాయకుడు వెంకటేశం గౌడ్‌ను ఆత్మీయంగా పలకరించారు. రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు క్షేత్రస్థాయిలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను ఆయన వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీశ్రేణులు సన్నద్ధంగా ఉండాలని మాజీమంత్రి సూచించినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు రాజేశ్, యువజన నాయకుడు పులిగిల్ల శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

బాధిత బాలికకు భరోసా

- పరామర్శించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి
- దోషులను కఠినంగా శిక్షించాలని ఆదేశాలు

కలెక్టరేట్, ఫిబ్రవరి 24: ఇటీవల సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామ సమీపంలోని డబుల్ బెడ్‌రూమ్ భవన సముదాయం వద్ద ఓ బాలికపై జరిగిన అఘాయిత్య ఘటన నేపథ్యంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం గృహానికి వెళ్లి బాలికను పరామర్శించారు. ఘటనపై తీవ్రంగా స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమై దోషులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసాకల్పించారు. బాలిక తల్లిదండ్రులను ఓదార్చి, నిందితులపై కఠినమైన చర్యలు తీసుకొని న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులు ఈ సందర్భంగా ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల వద్ద నిఘా పెంచాలని పోలీసులకు సూచించారు. గ్రామాల్లో మహిళా సంఘాలు, బాలల సంరక్ష కమిటీలను బలోపేతం చేయాలన్నారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి లలితాకుమారి మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా రూ.10 వేలు, శిశు సంక్షేమ శాఖ ద్వారా రూ.25 వేలను ఇప్పటికే బాధిత కుటుంబానికి అందించామన్నారు. అదేవిధంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా రూ.లక్ష పరిహారం అందిస్తామన్నారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రేయారెడ్డి

కొనసాగుతున్న పోస్ట్‌కార్డు ఉద్యమం

నారాయణఖేడ్, ఫిబ్రవరి 24: విద్యార్థినులకు స్కూటీలు అందజేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ నారాయణఖేడ్‌లో పోస్ట్‌కార్డు ఉద్యమం ఉధృతమవుతుంది. సోమవారం బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహారెడ్డి శ్రేయారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని యువచైతన్య, ఆచార్య జయశంకర్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీకి పోస్టుకార్డుల ద్వారా స్కూటీలు అందజేయాలని డిమాండ్ చేశారు. 'వేర్ ఇజ్ మై స్కూటీ' అన్ని రాసి ఉన్న పోస్ట్‌కార్డులను పంపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు అశోక్‌రెడ్డి, నరేశ్, గౌరీ ప్రసాద్, నాయకులు మశ్చేందర్, సాయి యాదవ్ పాల్గొన్నారు.

పరిహారం చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పరిహారం చెక్కు అందజేత

నారాయణఖేడ్, ఫిబ్రవరి 24: నారాయణఖేడ్ మండలం పల్గు తండాకు చెందిన నేనావత్ శంకర్‌నాయక్ ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదం వల్ల కాలిపోగా బాధిత కుటుంబానికి మంజూరైన రూ.41,100 పరిహారం చెక్కును సోమవారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ నిరుపేదనైన తన ఇల్లు కాలిపోయిందని తెలుసుకుని ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వపరంగా పరిహారం అందే విధంగా కృషి చేసిన మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రేయారెడ్డి, నాయకులు రవీందర్ నాయక్, వెంకట్, మశ్చేందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మాద్వార్ గ్రామానికి చెందిన పుట్టి గోవింద్ ఇటీవల మరణించగా మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోవింద్ మృతికి గల కారణాలను తెలుసుకొని కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఎప్పుడూ ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని భరోసా ఇచ్చారు.

కొనసాగుతున్న ఆస్తి పన్ను వసూలు స్పెషల్ డ్రైవ్

జిన్నారం, ఫిబ్రవరి 24: బొల్లారం మున్సిపాలిటీలో ఆస్తిపన్ను వసూళ్ల స్పెషల్ డ్రైవ్ కొనసాగుతోంది.వందశాతం లక్ష్యంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పన్నులు వసూలు చేస్తున్నట్లు కమిషనర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆస్తిపన్ను, భవన నిర్మాణ, లేఅవుట్ అనుమతులు, నల్లా చార్జీలు, ట్రేడ్ లైసెన్స్, మున్సిపల్ ఆస్తుల అద్దెలు తదితర రూపాల్లో మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతుందని, వీటిలో ఆస్తి పన్నుదే ప్రధాన వాటా అని అన్నారు. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరం మరో నెల రోజుల్లో ముగియనుండగా సోమవారం నాటికి దాదాపు 67.60శాతం పన్ను వసూలు చేసినట్లు పేర్కొన్నారు. ఆర్వో నర్సింహులు ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పన్ను వసూళ్ల ప్రక్రియలో పాల్గొంటుందని సూచించారు. పన్ను చెల్లింపుల విషయంలో అధికార యంత్రాంగం బకాయిదారులపై కఠినంగా వ్యవహరిస్తూ నోటీసులు జారీ చేస్తున్నట్లు హెచ్చరించారు. నిర్ణీత వ్యవధిలో పన్నులు చెల్లించని పక్షంలో రెడ్ నోటీసులు జారీ చేసి ఆస్తులు జప్తు చేస్తామన్నారు. పారిశ్రామికవేత్తలు, గహ యజమానులు గడువులోగా పన్ను చెల్లించి బొల్లారం పట్టణాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు. మున్సిపాలిటీలో కొత్తగా నిర్మించిన భవనాలు, షెడ్డులు తదితర ఆస్తులకు సంబంధించి అసెస్మెంట్ చేయకుండానే పాత బిల్లులు చెల్లిస్తూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గుర్తుతెలియని యాచకుడు మృతి

జిన్నారం ఫిబ్రవరి 24: జిన్నారం మండలం మాదారం గ్రామ సమీపంలో గుర్తుతెలియని ఓ వృద్ధ యాచకుడు సోమవారం మృతి చెందినట్లు బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి తెలిపారు. సుమారు 65 నుంచి 70 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తి గ్రామ సమీపంలో పడి ఉన్నాడని గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి చూడగా అప్పటికే వృద్ధ యాచకుడు చనిపోయి ఉన్నాడని, వయోభారంతోనే మృతి చెందవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

బ్యాలెట్ ఓటు వేసిన ఉద్యోగులు

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి

- పోస్టల్ బ్యాలెట్ కోసం 74 మంది ఉద్యోగుల దరఖాస్తు
- ఓటు హక్కును వినియోగించుకున్నది..60 మంది
- పరిశీలించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 24: జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ కోసం 74 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 60 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈనెల 27న జరుగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం సంగారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సోమవారం ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగుల సంఖ్యపై ఆరా తీశారు. ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం 12 ద్వారా 74 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని సంబంధిత నోడల్ అధికారి బాలరాజు వెల్లడించారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 66 మంది పురుష, 8 మంది మహిళా ఉద్యోగులు ఉన్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి మేరకు శాసనమండలి ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎన్నికల విధుల్లో ఓటుహక్కు వినియోగించుకోలేని ఉద్యోగుల సౌకర్యం కోసం పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఉద్యోగులు ఓటుహక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వెల్లడించారు. ఓటు వేసిన బ్యాలెట్ పత్రాలను సురక్షితంగా భద్రపర్చాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

రంజాన్ మాసం జాగ్రత్తలు పాటించాలి

కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ముస్లింల రంజాన్ దీక్షలు మార్చి 2 నుంచి ప్రారంభం కానున్నందున అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎస్పీ రూపేశ్, ముస్లిం పెద్దలతో కలిసి రంజాన్ ఏర్పాట్లపై సమీక్షించారు. రంజాన్ మాసంలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ సంజీవరావు, జడ్పీ సీఈవో జానకిరెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి దేవుజా, డీపీవో సాయిబాబా, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పదోతరగతి పరీక్షల నిర్వహణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో 'పది' పరీక్షలను సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు జరిగే పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం నియమించిన రూట్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, కస్టోడియన్లకు పలు సూచనలు చేశారు. సమావేశంలో ఎస్పీ రూపేశ్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఓటు వేసేందుకు వెసులుబాటు కల్పించాలి

ఈనెల 27న జరుగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న వారికి సంబంధిత యాజమాన్యాలు వెలుసుబాటు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం తెలిపారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు ఎమ్మెల్సీ పోలింగ్ కొనసాగుతుందన్నారు. జిల్లాలోని వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, ఇతర అన్ని సంస్థల యాజమాన్యాలు, నిర్వాహకులు తమ సంస్థల్లో పనిచేస్తున్న గ్రాడ్యుయేట్లకు ఓటుహక్కు వినియోగించుకునే సౌకర్యం కల్పించాలని సూచించారు. వారికి విధులకు ఆలస్యంగా హాజరుకావడం, తక్కువ పని గంటలు కేటాయించడం వంటి వెలుసుబాటు కల్పించాలని సూచించారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రూపేశ్

డంపింగ్‌యార్డును ప్రభుత్వం రద్దు చేయాలి

జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో పాలనాధికారికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

జహీరాబాద్, ఫిబ్రవరి 24: గుమ్మడిదల మండలంలోని ప్యారానగర్, నల్లపల్లి గ్రామాల శివారులో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డును ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని జహీరాబాద్ సీపీఎం ఏరియా కమిటీ కార్యదర్శి రాంచందర్ డిమాండ్ చేశారు. సోమవారం జహీరాబాద్‌లోని ఆర్డీవో కార్యాలయ పాలనాధికారి వంశీకృష్ణకు డంపింగ్ యార్డును రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల పరిధిలోని 152 ఎకరాల భూమిలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెత్తాచెదారం వేయడానికి జీహెచ్ఎంసీ రాంకీ ప్రైవేటు సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. డంపింగ్ యార్డులో వేసే చెత్తతో భూమి, వాతావరణం, నీరు, వాయు కాలుష్యంతో గుమ్మడిదల, నర్సాపూర్ ప్రాంతాల పరిధిలోని 13 గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. కొన్ని రోజులుగా ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు, రైతులు పెద్దఎత్తున ఆందోళనలను చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. రోజుకు హైదరాబాద్ ప్రాంతం నుంచి డంపింగ్ యార్డు 2000 టన్నుల చెత్తాచెదారాన్ని తరలించనున్నారని, దీని వల్ల భవిష్యత్తులో ఆయా ప్రాంతాల్లో ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నర్సాపూర్ ప్రాంతంలోని 175 ఎకరాల విస్తీర్ణంలోని అటవీ ప్రాంతం, పక్కనే ఉన్న మంజీరా నది కూడా కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం డంపింగ్ యార్డు ఏర్పాటును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సలీ మోద్దీన్, తుల్జారం, నర్సింహులు, చంద్రయ్య, రవి పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ శారీరక సమతుల్యతను మెరుగుపర్చుకోవాలి

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 24: ప్రతిఒక్కరూ శారీరక సాక్షరతను పెంపొందించుకోవాలని, శారీరక దృఢత్వాన్ని ఎలా పొందాలో తెలుసుకొని క్రమం తప్పకుండా ఆచరించడం ద్వారా మానసిక శారీరక సమతుల్యత మెరుగుపడుతుందని ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్ సలహాదారు, ట్రస్టీ డాక్టర్ అమిత్‌మాలిక్ పేర్కొన్నారు. సోమవారం తారా ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు శారీరక, మానసిక దృఢత్వంపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ మాట్లాడుతూ ప్రసిద్ధ భారతీయ క్రీడాకారులు పుల్లెల గోపిచంద్, అభినవ్ బింద్రా వంటి క్రీడాకారులతోపాటు అనేక అంతర్జాతీయ క్రీడా సంస్థల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న డాక్టర్ అమిత్‌మాలిక్ కళాశాల విద్యార్థులకు శారీరక దృఢత్వంపై అవగాహన కల్పించడం కళాశాలకే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో పీడీ అశ్వినీరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంతర్జాతీయ సలహాదారు, ట్రస్టీ డాక్టర్ అమిత్ మాలిక్

క్రషర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్యకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

కంది, ఫిబ్రవరి 24 చెరువులు, కుంటలు ఆక్రమించిన క్రషర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సింహులు డిమాండ్ చేశారు. కంది మండలం ఎర్దనూర్ శివారులోని 231 సర్వే నంబర్‌లో వీసాండ్ అగ్రిగేడ్స్ క్రషర్ యాజమాన్యం ఆక్రమించిన కుంటను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం కంది డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ అసైన్డ్ భూముల్లో క్రషర్లు ఏర్పాటు చేసుకొని లాభాలు గడిస్తున్న యాజమాన్యాలు ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జా చేయడంతోపాటు క్రషర్ల వెస్ట్‌ను కుంటల్లో నింపి ప్రజల జీవనంపై దెబ్బ కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీసాండ్ అగ్రిగేడ్స్ క్రషర్ యాజమాన్యం 231 సర్వే నంబర్‌లోని కమ్మరికుంట, తూంకుంటలను ఆక్రమించి క్రషర్ వాహనాలు వెళ్లేందుకు రోడ్లు వేసిందన్నారు. క్రషర్‌లో జరిగే బ్లాస్టింగ్‌లతో స్థానికులు గాయాలపాలవుతున్నారని, వచ్చే దుమ్ము, పొగతో పంటలు దెబ్బతింటున్నాయన్నారు. రైతులు, మత్స్యకారుల జీవనంపై దెబ్బతీస్తున్న క్రషర్‌పై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. క్రషర్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీనివాస్, రాజయ్య పాల్గొన్నారు.

సంతోషివిద్యానికేతన్ విద్యార్థులతో యాజమాన్యం, నాయకులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గుమ్మడిదల, ఫిబ్రవరి24: మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి వీరభద్రనగర్ కాలనీలోని సంతోషివిద్యానికేతన్‌లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్నంటాయి. సోమవారం బొంతపల్లి వార్డులోని వీరభద్రనగర్ కాలనీలో సంతోషివిద్యానికేతన్ కరస్పండెంట్ ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ సుగుణ ఆధ్వర్యంలో విద్యానికేతన్ వార్షికోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనికి మాజీ ఎంపీపీ సద్దిప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురభి నాగేందర్‌గౌడ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అలరించాయి. ఉన్నతచదువులతో ఊరికి, కన్నతల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని మాజీ ఎంపీపీ విద్యార్థులకు సూచించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గోపాల్, జైపాల్‌రెడ్డి, వినోద్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు బొల్లారంలో విద్యుత్ అంతరాయం

జిన్నారం, ఫిబ్రవరి 24: జిన్నారం మండలంలోని ఐడీఏ బొల్లారం పారిశ్రామికవాడ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ మాధవరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ 3లోని గాంధీనగర్, జ్యోతి నగర్, సబ్ స్టేషన్ 4లో మరమ్మతులు చేపడుతున్న కారణంగా ఓల్డ్ విలేజ్, జ్యోతినగర్, ట్యాంక్ ఏరియా, అదాసద్, బీసీ కాలనీ, ఓల్డ్ విలేజ్, ఎస్సీ కాలనీ, జీఓపీ ఏరియా, జ్యోతి ఏరియా, బస్టాండ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు గమనించి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

వెండికోలును సందర్శించిన డీపీవో

గ్రామంలో పర్యటిస్తున్న డీపీవో

చౌటకూర్, ఫిబ్రవరి 24: మండలంలోని వెండికోలు గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా సోమవారం సందర్శించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ పారిశుధ్యం, నాటిన మొక్కలను పరిశీలించారు. డంప్ యార్డులో వర్మీ కంపోస్టు తయారీని పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీవో శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి రంజిత్‌కుమార్ తదితరులున్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఝరాసంగం, ఫిబ్రవరి 24: త్వరలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు జిల్లాలోనే మొదటి స్థానాన్ని అధిరోహించేలా కృషి చేయాలని ఎల్గోయి పాఠశాల ప్రత్యేక అధికారి(ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ) సృజన్ ఆకాంక్షించారు. సోమవారం మండల పరిధిలోని ఎల్గోయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పాఠశాల తరగతి గదులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని, ప్రతి విద్యార్థి పాస్ అయ్యేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. విద్యార్థులు గత సంవత్సరం కంటే అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు పని చేయాలన్నారు.

విద్యార్థినితో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సృజన్



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

వేంకటేశ్వరాలయంలో ఎమ్మెల్యే పూజలు

కంది, ఫిబ్రవరి 24: కౌలంపేటలో వేంకటేశ్వర స్వామి ఆలయ 17వ వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వారి దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిందన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల మాజీ జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, నాయకులు శంకర్‌గౌడ్, డాక్టర్ శ్రీహరి, శ్రీకాంత్, జలేందర్, ఆలయ కమిటీ సభ్యులు గోషిక అనసూయ వెంకటేశం, గోషిక ఉజ్వల రాజశేఖర్, గోషిక లయ చంద్రశేఖర్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

ఊరేగింపుగా బోనాలతో ఆలయానికి వస్తున్న మహిళలు

కొండపోచమ్మకు బోనాలు

రామచంద్రాపురం,ఫిబ్రవరి 24: ఆర్సీపురం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్‌కాలనీలో జరుగుతున్న మల్లన్న స్వామి జాతరలో భాగంగా సోమవారం కొండపోచమ్మకు బోనాలు సమర్పించారు. గ్రామ కురుమ సంఘం, ఆలయకమిటీ ఆధ్వర్యంలో మహిళలతో కలిసి కార్పొరేటర్ పుష్పా నగేశ్ బోనాలతో పోతరాజుల విన్యాసాల మధ్య ఆలయం వరకు ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. కురుమ కులస్తులందరూ బంధుమిత్రులతో జాతరను సంతోషంగా జరుపుకున్నారు. మల్లన్న స్వామి జాతరతో శ్రీనివాస్‌నగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ట్రైని కలెక్టర్ మనోజ్

విధిగా బాధ్యతలు నిర్వర్తించాలి

ఝరాసంగం, ఫిబ్రవరి 24: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకీ సంగమేశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విధిగా బాధ్యతలు నిర్వహించాలని ట్రైని కలెక్టర్ మనోజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా మండలాలకు చెందిన 100 మంది పంచాయతీ కార్యదర్శులు, 30 మంది మున్సిపల్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో డీఎల్‌పీవో అమృత, తహసీల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో సుధాకర్, ఆర్ఐ రామరావు, వైద్యాధికారి రమ్య, ఎంపీవో స్వాతి పాల్గొన్నారు.

వసంతకుమారిని సన్మానిస్తున్న ఎంపీడీవో శంకర్, ఎంపీవో శంకర్

మండల ప్రత్యేకాధికారిగా వసంతకుమారి

చౌటకూర్, ఫిబ్రవరి 24: మండల ప్రత్యేక అధికారి